# సినిమా పోస్టర్














# సినిమా పోస్టర్

## ఈశ్వర్

ప్రచురణ

**విజయ పబ్లికేషన్స్**

**చెన్నై - 600 032**

# సినిమా పోస్టర్

రచయిత:
**ఈశ్వర్**
నెం. 18, శ్రీనివాస రెడ్డి స్ట్రీట్
టి. నగర్, చెన్నై – 600 017.
ఫోన్: 044–2434 1875  సెల్ : +91–98840 46535
ఇ–మెయిల్ : eswar.kosana@gmail.com

ప్రథమ ముద్రణ : జూలై 2011
ద్వితీయ ముద్రణ : అక్టోబర్ 2011

వెల : రూ. 450/–
విదేశాలలో : $ 40

*Pubhishers :*
**Vijaya Publications**
15, Palayakaran Street
Kalaimagal Nagar
Ekkattuthangal
Chennai - 600 032.
Tel : 044-4554 0005
e-mail : vijayapublications@gmail.com

*Printers :*
**Kala Jyothi Process Pvt. Ltd.**
RTC 'X' Roads, Hyderabad - 500 020.

Copy rights : © (All rights reserved. No part of this publication may be reproduced, stored in a retrieval system, are transmitted, in any form or by any means, electronic, machanical, photocoping, recording, or otherwise, without the prior written permission of the author)

# విమర్శకులు మెచ్చిన

# సినిమా పోస్టర్

## పంచరంగుల పోస్టర్ కథ

ఇది ఈశ్వర్ ఆత్మకథ. సమాంతరంగా పోస్టర్ కథ. సినిమా పోస్టర్ ఈశ్వర్ కంటే చాలా ముందే పుట్టినా, పెరిగింది మాత్రం ఆయనతో కలిసే. పోస్టర్ పరిణామక్రమాన్నంతో ఆయన చూశారు. ఆయన వికాశక్రమానికీ పోస్టర్ సాక్షియై నిలిచింది. ఆ మలుపులను మజిలీలను సినిమా పోస్టర్ పుస్తకంలో కళ్లకు కట్టారు ఈశ్వర్. ఎంతో మంది ప్రముఖుల పోర్ట్రెట్స్‌ను కాన్వాస్‌మీద గీసిన చిత్రకారుడికి తన బొమ్మను మాత్రం లక్షణంగా అక్షరాల్లో రాసుకోవాలనిపించడం విచిత్రం. అది సినీ ప్రియులు చేసుకున్న అదృష్టం కావచ్చు. ఈశ్వర్‌కు ఆ ఆలోచన రాకపోతే, మొండి గోడకు మెరుపు తీసుకొచ్చే పంచరంగుల పోస్టర్ కథ మరుగున పడిపోయేది. ఓ పాలకొల్లు కుర్రాడు పబ్లిసిటీ ఆర్టిస్ట్‌గా ఎదిగి వివిధ భాషల్లో రెండున్నర వేలకు పైగా సినిమాలకు పోస్టర్లను అందించిన విజయగాథ చరిత్రకెక్కకుండా మిగిలిపోయేది. చదివించే శైలి, నాణ్యమైన అచ్చు, అరుదైన పోస్టర్లు, ప్రముఖుల వర్ణ చిత్రాలు పుస్తకానికి నిండుదనాన్నిచ్చాయి.

*– 'ఈనాడు', ఆదివారం 16 అక్టోబర్, 2011*

* * * * *

## గోడమీద బొమ్మ కథ

సినిమా కథను, కథలోని ప్రధానాంశాన్ని, సినిమా స్థాయిని తెలిపే పోస్టర్ కోసం సినీ అభిమానులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసేవారు. అటువంటి పోస్టర్ కథ, ఆ పోస్టర్ తయారుచేసే వ్యక్తుల కథ, ముఖ్యంగా సినిమా పోస్టర్ల రూపకల్పనలోనే జీవితాన్ని గడిపేసిన ఈశ్వర్ కథే 'సినిమా పోస్టర్'.

కొందరి జీవిత చరిత్ర చదివితే సమకాలీన చరిత్రనూ చదివిన భావన కలుగుతుంది. ఐతే, 'సినమా పోస్టర్' అందుకు భిన్నమైయినది. నిజానికి ఇది కేవలం ఈశ్వర్ జీవితానుభవం కాదు ఆయనలాంటి మరెందరో కళాకారుల జీవిత విశేషాల సమాహారం. తెలుగు సినిమా పబ్లిసిటీ ప్రారంభ వికాశాలను వివరిస్తూనే ఈశ్వర్ తన ముందుతరం, తన తరంవారికి సంబంధించిన విశేషాలు, వివరాలను సమగ్రంగా అందించారు.

పోస్టర్స్ రూపకల్పన కోసం ఈశ్వర్ ప్రత్యేకంగా వేసిన పెయింటింగ్స్‌ను, కలర్ పేజీలో అనుబంధంగా ఇవ్వడం మిన్నగా ఆకర్షిస్తుంది. పాత సినిమాలకు కొత్త పోస్టర్స్ డిజైనింగ్ చేయడం ఈశ్వర్ ప్రత్యేకత. ఎన్.టి.ఆర్. నటించిన చిత్రాలకు ఆయన గీసిన పెయింటింగ్స్ అపురూపం. అలనాటి హాలీవుడ్, హిందీ సినిమా పోస్టర్లను, న్యూస్ పేపర్ డిజైన్లను ప్రచురించారు. తాను పనిచేసిన సంస్థల గురించి, ఆ సంస్థల అధినేతల గురించి, వారితో తనకున్న అనుబంధాన్ని ప్రత్యేకంగా పేర్కొనడం మరో విశేషం. ఇంత చక్కని పుస్తకాన్ని అందంగా అందించిన 'విజయా పబ్లికేషన్స్' అధినేత బి. విశ్వనాథరెడ్డి అభినందనీయుడు.

*– 'సాక్షి', ఆదివారం 13 నవంబర్, 2011*

* * * * *

## సినిమా పోస్టర్... ఓ సమగ్ర ఆత్మకథ

1960వ దశకచరమాంకంలో ఆరంభమైన ఈశ్వర్ హవా తెలుగు సినిమా శైలిలో కొత్త సంతకాన్ని సృష్టించింది. వాల్ పోస్టర్ రూపురేఖలకు వయ్యారాలు నేర్పి వర్ణ వైవిధ్యాన్ని, రేఖా విన్యాసాన్ని రంగరించి రాజ్యమేలింది.

ఎన్నో విజయాలు వర్ణరంజిత స్వప్నాలుగా అనిపించినా, వాటి వెనుక కృషి వుంది, పట్టుదల వుంది, కష్టాలు వున్నాయ్, కన్నీళ్లు వున్నాయి. నిద్రలేని రాత్రుళ్ళు, తిండిలేని రోజులు, గూడు కోసం అలమటించిన బాధానుభవాలు వున్నాయి. వాటన్నింటిని కలబోసిన బతుకు చిత్రం ఈ 'సినిమా పోస్టర్' పుస్తకం. కుంచె బలంతోబాటు కలం బలం పుష్కలంగా వున్న పుస్తకం యిది. ఆయన కుంచె నుంచి జాలువారిన పోర్ట్రెట్స్, స్కెచెస్, పోస్టర్స్‌ను ఈ పుస్తకంలో ముద్రించారు.

*– 'సితార', 23 అక్టోబర్, 2011*

* * * * *

## ఓ సినిమా పోస్టర్ ఆత్మకథ

'సినిమా పోస్టర్'లో ఒక్కొక్క సంగతి, ఒక్కో అంశంగా చూస్తుంటే మనకు అనేక కోణాలను ఆవిష్కరిస్తోందన్న సంగతి అర్థమవుతుంది.

వ్యక్తిగా ఈశ్వర్ జీవితం, ఆయన ఎదుర్కొన్న ఒడిదుడుకులూ ఈ పుస్తకంలో మొదటి అధ్యాయం అని అనుకుంటే, చిత్రసీమలో ఆయన ప్రస్థానం రెండో అధ్యాయం. తెలుగు సినిమా చరిత్రలో పబ్లిసిటీ తీరుతెన్నుల గురించి ఆయన వివరణ మూడో అధ్యాయం అవుతుంది. చివరలో వున్న అందర్నీ ఆకట్టుకునే విధంగా ఈశ్వర్ వేసిన వర్ణ చిత్రాలు నాలుగో అధ్యాయం. అందుకే ఈ పుస్తకం ఈశ్వర్ ఆత్మకథగా ఆరంభం అయి ఆయన వర్ణ(విశ్వ)రూప ప్రదర్శనతో అభిమానులందరూ తమ తమ అభిమాన నటీనటుల వర్ణచిత్రాలను ఫోటోలు కట్టుకుని దాచుకునేంత అద్భుతంగా ముగుస్తుంది. మనకు మన తెలుగు భాషలో చలన చిత్రసీమలోవున్న వివిధ శాఖల గురించి సమగ్ర పరిశీలనలు, పుస్తకాలు లేవు. పరిశ్రమకువచ్చి తమ తమ రంగాల గురించి, తమ జీవితాల గురించి యిలాంటి పుస్తకాలు రాయడం చాలా అవసరం. ఇలాంటి ప్రయత్నాలు ముందు తరాలవారికి మార్గదర్శకాలవుతాయి. పేరున్న దర్శకులు, ఛాయాగ్రహకులు, సంగీత దర్శకులు, రచయితలు, కళాదర్శకులు చెయ్యవలసిన పని ఎంతో వుంది. దానికి ఈ ఈశ్వర్ పుస్తకం నాందిపలికింది. మిగిలిన పెద్దలు ఈ బాటన నడవడం అవసరం.

ఈశ్వర్ సంతకానికో ప్రత్యేకత వుంది. సమగ్ర సినిమా చరిత్రలో ఆయనకొక సుస్థిర స్థానం వుంది. 'సినిమా పోస్టర్' పుస్తకం ఆ స్థానాన్ని పదిలపరుస్తోంది. తన సంస్థలో పనిచేసే అవకాశం కల్పిస్తూ ఆయన కొందరికి పబ్లిసిటీ ఆర్ట్‌లో తొలి పాఠాలు నేర్పారు. అయినా ఆ ఆర్ట్‌లో అందరినీ తన శిష్యులుగా అక్కున చేర్చుకోలేకపోయానని కాబోలు అందరికీ పనికొచ్చే పాఠాలను అనేకం ఈ పుస్తకంలో పొందుపరిచారు. పబ్లిసిటీ ఆర్టిస్టులకు కావలసిన ప్రాథమిక పరికరాలు, ఇంగిత జ్ఞానం మొదలుగా, బ్రష్షులు, ఇంకులు, వివిధ డ్రాయింగుల్లో తేడాలు, వాటర్ కలర్స్, ఆయిల్ కలర్స్, ఛార్‌కోల్ పెన్సిల్స్, చాక్ పౌడర్ డ్రాయింగులు... యిలా అనేక విషయాలు గురించి ఈశ్వర్ అలవోకగా చెప్పారు. అందుకే నేటి తరమే కాదు. రేపటి తరంవారు తీర్చుకోలేని ఋణాన్ని ఈశ్వర్ ఈ ఒక్క పుస్తకంతోనే సంపాదించుకోగలిగారు.

"ఈశ్వర్‌గారూ... శతమానంభవ!!"

అన్నట్టు చివరిగా ఒక్కమాట– ఈశ్వర్‌గారితో నాకు వ్యక్తి గత పరిచయం ఇప్పటివరకూ లేదు. వారిని నేను ఒకసారి కూడా కలుసుకోలేదు. ఈ పుస్తకంలో వారి ఫోన్ నెంబర్ యిచ్చారు కాబట్టి, కనీసం ఫోన్‌లోనైనా మాట్లాడుకోలేదు. అయినా, ఈ సమీక్ష పూర్తి ప్రశంసగా అనిపిస్తే అది నా తప్పుకాదు. పుస్తకం యిలా వుంది మరి!...

*– 'నవ్య' వీక్లీ, 26 అక్టోబర్, 2011*

* * * * *

**ఇది ఈశ్వరుడి విశ్వరూపం**

ఈ పుస్తకంలో ఈశ్వర్‌గారు మన సినిమా డిజైనింగ్ రంగంలోనే కాదు, దేశీయంగాను, అంతర్జాతీయంగాను ఈ విభాగంలో వినుతకెక్కిన వారి వైనాన్ని విడమర్చి వివరించారు. అక్కడితో ఆగిపోయారా!... మన గీతాచార్యుల్లో కాస్త చెయ్యి తిరిగిన వారి గురించి విన్నవించుకున్నారు. ఇది తన కథకాదు తన దర్శించిన చిత్ర ప్రపంచం అని సవినయంగా కళ్ళ ముందుకు తీసుకొచ్చారు. ఇంత మంచి విషయాలను ఓపిగ్గా సేకరించి గుది గుచ్చి అందించిన తర్వాత కూడా తిలకాష్టమహిష బంధనంలా ఓ అద్భుతమైన, గాంభీర్యమైన పేరుపెట్టకుండా తను నమ్ముకున్న తనను యింతవాణ్ణి చేసిన సినిమా పోస్టర్‌నే మకుటంగా వుంచారు ఈశ్వర్.

ఈ పుస్తకంలో ఈశ్వర్ అనే ఈశ్వర్రావు పుట్టింది పెరిగింది, ఎలా చెన్నపట్నం చేరింది, చెన్నపట్నంలో కాలిడిన దగ్గర్నుంచి నడిచిన తోవలో ఎదురైన అనుభవాలతో, ఆ పైన సినిమా రంగ ప్రచార ప్రక్రియలను పూర్తిగా వివరించిన పుస్తకం యిది.

*– 'వెన్నెల – ఆంధ్రభూమి', శుక్రవారం, 30 సెప్టెంబర్, 2011*

* * * * *

**ఒక పబ్లిసిటీ ఆర్టిస్ట్ ఆత్మకథ 'సినిమా పోస్టర్'**

పాలకొల్లు కళాకారుడు ఎన్నో కష్టాలను అధిగమించి సుమారు 2,500 సినిమాలకు పోస్టర్ డిజైన్స్ చేయడం వెనుక ఎంతో కఠోర శ్రమ వుంది. నాలుగున్నర దశాబ్దాల అవిరళకృషి వుంది. ఆ కృషి వెనుక కళాకారుని అంతరంగాన్ని ఆవిష్కరించిన పుస్తకమే ఈ 'సినిమా పోస్టర్'. తెలుగులో కళాకారుల ఆత్మకథల వచ్చిన పుస్తకాల బహు తక్కువ. అందులోనూ సినిమా పోస్టర్‌మీద ఓ పబ్లిసిటీ ఆర్టిస్ట్ ఇంత గొప్పగా ఒక పుస్తకం రాయడం, విజయా పబ్లికేషన్స్‌వారు అత్యంత క్వాలిటీగా ప్రచురించడంవలన ఈ పుస్తకానికి నిండుతనం చేకూరింది.

సౌత్ ఇండియాలో ఉత్తమ పబ్లిసిటీ ఆర్టిస్ట్‌గా పేరుతెచ్చుకోడానికి ఈశ్వర్ చేసిన కృషిని వివరిస్తూ బాల్యం గురించి, తన శ్రేయోభిలాషుల గురించి, విదేశీ పర్యటనలగురించి, తన కుటుంబ సభ్యులగురించి, తన శిష్యులగురించి, తనకు ప్రేరణ కలిగించిన చిత్రకారులగురించి, తన సహ పబ్లిసిటీ ఆర్టిస్టులగురించి సమగ్రంగా అక్షరేకరించిన పుస్తకం యిది.

సినిమా రంగంలోనివారు మాత్రమే కాదు. చిత్రకారులు, కళాకారులు, చదివి తీరాల్సిన పుస్తకం 'సినిమా పోస్టర్'.

ఈ సంవత్సరంలో ప్రచురించిన సినిమా పుస్తకాల్లో మేటి పుస్తకంగా దీన్ని చెప్పుకోవచ్చు.

*– 'WWW.64 కళలు.కామ్', 23 అక్టోబర్, 2011*

* * * * *

**'సినిమా పోస్టర్' ఒక కలెక్టర్స్ ఎడిషన్**

కంప్యూటర్లు, ఫోటో షాపులు లేని రోజుల్లో వాల్‌పోస్టర్లు, భారీ హోర్డింగ్‌లు రూపకల్పన చేయడంలో చేయి తిరిగిన చిత్రకారులు మాత్రమే విజయవంతంగా కొనసాగుతుండేవారు. ఆ తరం కళాకారుల్లో ప్రముఖులు శ్రీ ఈశ్వర్ ఆయన కలం నుంచి వెలువడిన సమగ్ర సమాచారదర్శిని ఈ 'సినిమా పోస్టర్' పుస్తకం. ఈ పుస్తకంలో ఆయన జీవన చిత్రణతోపాటు ఇంకా అనేక విలువైన విశేషాలున్నాయి. ఆయన పనిచేసిన దర్శకుల సినిమాలగురించి ఆసక్తికరమైన సమాచారం వుంది. తెలుగుదేశాన్ని తమ చిత్రకళావైభవంతో తేజోమయంచేసిన చిత్రకారుల పరిచయాలు, మిగిలి సినీ పబ్లిసిటీ ఆర్టిస్టుల వివరాలు, పబ్లిసిటీ కంపెనీల వివరాలు అన్నీ అపురూపమైనవే. ఇలాంటి వివరాలు కేవలం ఈశ్వర్‌గారు మాత్రమే రాయగలరు. ఇన్ని విశేషాలు ఒక ఎత్తు అయితే, ఆయన చిత్రీకరించిన సినిమా పోస్టర్లు, పత్రిక పబ్లిసిటీ ఆర్ట్ వర్క్స్, ప్రముఖ తారల వర్ణచిత్రాలు ఇంకొక ఎత్తు. వెరసి ఈశ్వర్‌గారు ఈ పుస్తకాన్ని కేవలం తన స్వీయ చరిత్రకే పరిమితం చేయకుండా సినిమా పబ్లిసిటీని వివిధ కోణాల్లో విశ్లేషించడం ప్రశంసనీయం. 2,500 సినిమాలకు పనిచేసి రికార్డ్ నెలకొల్పిన ఆయన గుండెలోత్తుల్లోంచి కలెక్టర్స్ ఎడిషన్‌లా వెలువడిన ఈ పుస్తకం చలనచిత్ర చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని పదిలపరచుకుంటుంది.

*– 'కౌముది', ఆన్ లైన్ న్యూస్ పేపర్, (యు.యస్.ఎ.), నవంబర్, 2011*

* * * * *

# విషయ సూచిక


నెం. వివరణ పేజీ నెం.

1. మనసులోని మాట ..........................................
2. చలన చిత్ర చరిత్రలో మావూరిది ప్రత్యేక స్థానం .......... 1
3. నా సుదీర్ఘ సినీ ప్రస్థానం ......................................... 2
4. బాల్యం కొందరి సౌభాగ్యం – మరికొందరి దౌర్భాగ్యం ... 6
5. వీధి దీపం – ఊరంతా వెలుగు ........................... 7
6. బ్రిటీష్ సార్జెంట్లు – బ్రాందీ షాపు ............................ 8
7. నాటక అరంగేట్రం ...................................... 9
8. మనకు స్వరాజ్యం వచ్చింది ............................. 10
9. రంగస్థల ప్రవేశం ........................................ 11
   1. మీసమున్న మగాడు ............................................... 11
10. ఎప్పుడూ పోస్టర్ల ధ్యాసే ............................... 12
11. నా చిరు సంపాదనతోనే సాగిన నా చదువు ............. 13
12. చదువుతోబాటు నాటకాల పిచ్చి ముదిరింది ............ 14
   1. నాటకాలమీద మక్కువ – చదువుల్లో చిక్కులు.................. 14
   2. డ్రామా రిహార్సల్స్ – పరీక్షలకు ప్రిపరేషన్స్ .................... 16
13. అమ్మకిచ్చిన మాట ......................................... 17
   1. స్నేహంకోసం ........................................................ 18
14. అమ్మ ఊపిరి గాలిలో కలిసిపోయింది .................. 19
15. వాళ్ళ స్థాయికి తగని సంబంధం ........................ 20
16. నా కళ్ళు తెరిపించాడు ..................................... 21
17. వద్దనుకున్న నాటకమే నాకు చెయ్యి అందించింది......... 23
18. కాకినాడకు తిరుగు ప్రయాణం ............................ 23
19. ఛలో చెన్నపట్నం ......................................... 25
20. మహానగర ప్రవేశం ...................................... 27
21. బాణం హనుమంతు – బాతాఖానీ తనవంతు .......... 30
22. రెండవ మజిలీ ............................................ 31
23. పెళ్ళి ప్రస్తావన .......................................... 33
24. కైలాస దర్శనం ........................................... 36
25. మూడవ మజిలీ ........................................... 36
26. వినయం, వివేకం కలపోసిన 'విశ్వ'రూపం ............... 39
27. నాకు ప్రాణం పోసిన "పాపకోసం" ..................... 41
28. అమ్మాయి పుట్టింది ...................................... 43
29. ముఖ్యమంత్రే నా యింటికొచ్చారు ........................ 43
30. తలరాత తప్పించలేం... ................................. 45
31. అభినందన సభ ........................................... 46
32. ఇంద్రజాలం ............................................... 47
33. వెనుతిరిగి చూసుకున్నాను ................................ 48
34. హనుమంతుడి కుప్పిగంతు .................................. 50
   1. అయినవాళ్ళంతా కాని వాళ్ళయ్యారు ................................ 52
35. సంపూర్ణ జీవనం – పరిసమాప్తం ......................... 53
36. నేను చూసిన రష్యా ......................................... 54
37. పునర్జన్మ ...................................................... 57
38. శ్రీవారి నేత్ర దర్శనం ........................................ 58
39. హాలీవుడ్ సందర్శనం ........................................ 61
40. వటవృక్షం నేలకొరిగింది .................................... 64
41. ఆత్మీయుణ్ణి కోల్పోయాను .................................... 65
42. ఉత్తరాది యాత్ర ............................................. 66
43. అందరికీ అందని ఎండమావి .............................. 69
44. సినిమాకి పబ్లిసిటీ ప్రాణం ................................. 70
45. సామాన్యుడి వినోదం సినిమా ............................ 74
46. నా సినీ ప్రస్థానంలో వెన్నంటి నడిచిన
    నా సహకార బృందం ................................. 76
47. నయాగరా నయగారం ...................................... 80
   1. అపురూప దాంపత్యానికి ప్రతిరూపం 'కిరణ్ ప్రభ' ............ 83
   2. స్నేహానికి భాష్యం చెప్పిన మిత్రుడు కనుమరుగైపోయాడు ... 84
   3. ఇంటికి తిరుగు ప్రయాణం .......................................... 85
48. మన సినీ సంస్కృతి ......................................... 85
49. కళకు భాషాబేధం లేదు ................................... 86
50. ప్రచార కళకు కాలం తెచ్చిన మార్పు .................... 87
51. పోస్టర్ తయారీలో వచ్చిన పరిణామం ..................... 90
52. అక్షర బ్రహ్మ – అనూ ఫాంట్స్ ............................ 94
53. రంగుల తరంగం – చిత్రకళ అంతరంగం ............. 96
54. పబ్లిసిటీ ఇన్‌చార్జ్ ........................................... 99
   1. జర్నలిజంతో శృతి కలిపిన మోహనరాగం ....................... 99
   2. ప్రచారంలో ప్రమోదం .............................................. 100
   3. ఏ రోజూ విశ్రమించని బి.ఎ. రాజు ............................. 100
   4. నన్నభిమానించి అన్నివేళలా సహకరించిన పాత్రికేయులు .. 101
55. ఎడ్వర్‌టైజింగ్ ఏజెన్సీస్ ..................................... 101
   1. ఎన్.వి.కె.ఆర్. అండ్ సన్స్ ............................................ 101
   2. విజయా పబ్లిసిటీస్ ................................................ 102
   3. లక్ష్మీ పబ్లిసిటీస్ .................................................. 102
   4. నవరంగ్ పబ్లిసిటీస్ ............................................... 102
   5. ఎలిగెంట్ పబ్లిసిటీస్ .............................................. 103
56. సినీ స్టిల్స్ ఖజానా 'ఫిల్మ్‌న్యూస్ ఆనందన్' .............. 103

57. అందమైన పోస్టర్ వెనుక నిశ్చల ఛాయా(గ్రహణం ..... 104
1. ఎల్లవేళలా నాకు సహకరించిన స్టిల్ ఫొటో(గ్రాఫర్లు ........ 105
58. స్క్రీన్ ప్రింటింగ్ .......................................... 105
59. పాత సినిమాలకు సొగసైన కొత్త పోస్టర్లు .............. 107
60. ముచ్చటైన పోస్టర్‌కు నాణ్యమైన ముద్రణ .............. 109
1. ఆఫ్‌సెట్ ప్రింటింగ్‌కు ఆదర్శం 'ప్రసాద్ ప్రోసెస్' ........... 109
2. స్వచ్ఛమైన ముద్రణకు తిరుగులేని కేంద్రం 'నేషనల్ లితో ప్రింటర్స్' ...................................... 110
61. చిత్రకళ హద్దులెరుగని మహాసాగరం ................. 111
62. దైవాన్వేషణం ........................................... 112
63. ప్రపంచ ప్రఖ్యాత వర్ణ చిత్రాలు ......................... 115
1. మోనాలిసా ...................................................... 115
2. ఎ సమ్మర్ నైట్ .................................................. 115
3. టార్క్విన్ అండ్ టాక్రిషియా ................................... 116
4. సింఫోని ఇన్‌వైట్ ............................................... 116
5. పోప్ ఇన్నోసెంట్ X ............................................ 116
6. ది ఏజ్ ఆఫ్ ఇన్నోసెన్స్ ......................................... 117
7. ఫాంటసీ వరల్డ్ .................................................. 117
8. కేలిగ్రఫీ .......................................................... 117
9. కేలిగ్రఫీ అండ్ లెటరింగ్ డిజైన్ .............................. 118
64. ప్రపంచ చిత్ర కళను ప్రభావితం చేసిన "పికాసో" ...... 118
65. కార్టూన్ చిత్ర కళ ......................................... 119
66. భారత చిత్రకళా నిష్ణాతులకు నీరాజనం .............. 120
1. రాజారవివర్మ ................................................... 120
2. నందలాల్ బోస్ ................................................. 120
3. యం.యఫ్. హుస్సేన్ ............................................ 121
4. ధీరజ్ చౌదరి ................................................... 122
5. జె.పి. సింఘాల్ ................................................. 122
6. కె. మాధవన్ .................................................... 123
7. "శిల్పి" .......................................................... 123
8. గోపులు .......................................................... 124
9. మణియమ్ ....................................................... 125
67. దక్షిణాది చిత్రకారుల్ని ప్రభావితం చేసిన బాలీవుడ్ ప్రచార కళాకారులు ......................... 126
1. బాబూరావ్ పెయింటర్ ......................................... 126
2. బి. విశ్వనాథ్ .................................................... 127
3. ఎస్.ఎమ్. పండిట్ .............................................. 128
4. పామార్ట్ .......................................................... 129
5. కాంబ్లే ............................................................ 130
6. ముల్గోంకర్ ...................................................... 131
7. డి.ఆర్. భోస్లే .................................................. 132
8. రామ్‌కుమార్ ..................................................... 133
9. వి.కె. బరాస్కర్ ................................................. 134
10. దివాకర్ ......................................................... 135
68. నవ్య కళాకారుల స్వప్నసౌధం చోళమండల్ ఆర్టిస్ట్స్ విలేజ్ ............................ 137
69. ఆంధ్ర చిత్రకళావైభవం ................................ 139
1. అడవి బాపిరాజు ................................................ 139
2. దామెర్ల రామారావు ............................................ 140
3. వరదా వెంకటరత్నం ........................................... 141
4. ఎస్.ఎన్. చామకూర్ ............................................ 141
5. అంకాల వెంకట సుబ్బారావు ................................. 142
6. మొక్కపాటి కృష్ణమూర్తి ....................................... 142
7. అల్లూరి సత్యనారాయణరాజు ................................ 143
8. కోడూరి రామమూర్తి ........................................... 144
9. మాధవపెద్ది గోఖలే ............................................ 144
10. అంట్యాకుల పైడిరాజు ...................................... 145
11. వడ్డాది పాపయ్య .............................................. 146
12. హెచ్.వి. రామగోపాల్ ........................................ 147
13. బాపు ............................................................ 147
14. యస్వీ రామారావు ............................................ 148
70. 400 సంవత్సరాల చరిత్ర ఉన్న తంజావూరు పెయింటింగులు ......................... 149
71. అతిరథ మహారథుల సహచర్యం నాకో స్వర్ణయుగం .. 151
1. విజయ పథంలో 'విజయ'పతాకం ............................. 151
2. నవరస భరితం 'ఏవియం' చిత్రం ............................ 152
3. వేర్ బ్యూగుల్స్ బ్లో దేరీస్ ఎ గ్రేట్ షో ......................... 153
4. చలనచిత్ర ప్రస్థానంలో 'బహుదూరపు బాటసారి' .......... 154
5. 'అన్నపూర్ణ స్టూడియోస్' ....................................... 155
6. నట కౌస్తుభం 'తారకరామ'ం ................................. 156
7. అన్బు దర్బార్ 'ఎమ్.జి.ఆర్.' ................................... 157
8. నడిగర్ తిలగం 'శివాజీ గణేశన్' .............................. 158
9. సినీ వినీలాకాశంలో 'ప్రకాశ'ం ............................... 159
10. తరం మారినా వన్నె తరగని నిర్మాత రామానాయుడు ...... 160
11. ఆంధ్రుల కళాభిరుచికి దర్పణం 'అన్నపూర్ణ' ................. 161
12. సోదరత్రయం 'పద్మాలయ'ం .................................. 162
13. సినీ క్షేత్రంలో 'కృష్ణ' విజయం ................................ 163
14. సొగ్గాడు 'శోభన్‌బాబు' ........................................ 164
15. జగమెరిగిన 'జగపతి' ......................................... 165
16. ఉత్తమ చిత్రాలకు సంకేతం 'పి.ఎ.పి.' ........................ 166
17. ప్రతి ఫ్రేములో ప్రత్యేకతను చూపే 'ప్రత్యగాత్మ' ............. 167
18. సకల కళా సరస్వతి 'భానుమతి' ............................. 167
19. 'పుల్లయ్య'గారి పద్మశ్రీ .......................................... 168
20. అమ్మాయిగారు – అబ్బాయిగారు ............................ 169

21. సినీ భారత సూత్రధారి 'తమ్మారెడ్డి (శ్రీ) కృష్ణమూర్తి' ....... 170
22. పౌరాణికం 'కమలాకరు'నికి కరతలామలకం ................ 171
23. భావుకతకు నివాసం – 'శ్రీనివాస'ం .......................... 172
24. చలనచిత్ర చరిత్రను తిరగరాసిన 'చిత్రాలయ'ం ........... 172
25. 'బాపూరమణీ'యం .................................................. 174
26. దర్శక లోకంలో 'దాసరి' యుగం ............................... 175
27. అపూర్వ సహోదరులు ............................................ 176
28. 'అల్లు' నవ్వుల విరుజల్లు – దరహాసాల 'అరవింద'ం........... 177
29. నవరస భూషణం 'నాగభూషణం' .................................. 178
30. 'చిరంజీవి' సుఖీనోభవంతు ....................................... 179
31. క్రమశిక్షణకు నవాబు 'మోహన్ బాబు' ........................... 180
32. 'మురారి' యువ చిత్రం ............................................ 181
33. శాండో చిన్నప్పదేవర్ ............................................. 181
34. తమిళ చలన చిత్ర దిశ మార్చిన 'బాలచంద్రు'డు ............ 182
35. కళాఖండాల కాణాచి 'విశ్వనాథు'డు ............................ 183
36. స్వచ్ఛతకు మారు పేరు 'సత్య చిత్ర'ం ............................ 184
37. 'వైజయంతీ' వైభవం ............................................. 184
38. 'క్రాంతి చిత్ర'ం .................................................... 185
39. 'గోపీకృష్ణ' బృందావనం ......................................... 186
40. 'రోజా మూవీస్' రాజసం .......................................... 187
41. వరించిన 'విజయలక్ష్మి' ........................................... 187
42. వియంసి 'దొర'తనం ............................................... 188
43. చిత్ర నిర్మాణం ఆయనకో 'దేవీవరప్రసాద'ం .................... 188
44. విక్టరీ సంకేతం 'మధుసూదన'ం ................................ 189
45. విజయాంబరధరుడు 'హేమాంబరధరు'డు ....................... 189
46. 'మురళీమోహన'రాగం ............................................ 190
47. తమిళ చిత్ర సౌరభం 'త్రిలోక్ చందర్' ............................ 191
48. 'విజయనిర్మల'ం .................................................. 191
49. జయప్రద రథసారథి 'ప్రభాకరరెడ్డి' ............................... 192
50. సినీ సిరి దీపిక 'లక్ష్మీదీపక్' ..................................... 192
51. చీకటి సమాజానికి కాంతి 'భాస్కర' కిరణం ...................... 193
52. స్నేహానికి చిహ్నం 'విజయచందర్–చిట్టిబాబు' ................ 193
53. సినీ పరిజ్ఞాన శేఖరుడు 'శేఖర్‌బాబు' ........................... 194
54. శరత్కాలమేఘం 'చలసాని శరత్' .............................. 194
55. సెంటిమెంటుకు మొదటి మెట్టు 'మాధవన్' ..................... 195
56. దర్శకద్వయం 'దేవరాజ్ మోహన్' ............................. 195
57. శాంతం మూర్తీభవించిన 'ముత్తురామన్' ........................ 196
58. బెంగాలీ చిత్ర శిల్పి 'మృణాల్‌సేన్' ............................. 197
59. పసందైన కథ అల్లికలో ఎల్లలు దాటిన 'మల్లిఖార్జును'డు .... 197
60. నవరస కథకుడు 'గోపీనాథు'డు ................................ 198
61. మాస్ మసాలా యాక్షన్ డైరెక్టర్ 'దాస్' ......................... 199
62. హత్తుకుపోయే చిత్రాల నగిషీలో
'తాతినేని' ఒక మరుపురాని మనిషి ........................... 199
63. నిరంతర శ్రమజీవి 'బాపయ్య' .................................. 200
64. సాదా కథనైనా తాజాగా తీయడానికి 'పి.సి.' రెడ్డి ............ 200
65. సినీ మంత్రదండం 'కోదండ'ం .................................. 201
66. 'జంధ్యాల' లీల – నవ్వుల హేల ............................... 201
67. తెరమీద కొత్త కథ చెప్ప'బోయిన సుబ్బారావు' .............. 202
68. కోటి మనసుల్లో గూడు 'కోడి రామకృష్ణ'డు ................ 202
69. వన్‌మేన్ ఆర్మీ .................................................... 203
70. ఆబాలగోపాలాన్ని మెప్పించే 'గోపాల్' ......................... 203
71. సమ్మోహన 'గాంధీ'యం ......................................... 204
72. కనికట్టు కథనానికి పెట్టనికోట 'కోటారెడ్డి' .................. 204
73. 'రేలంగి' హాస్య చిత్రాల పూలంగి .............................. 205
74. కథనంలో 'శివ(మెత్తిన) నాగేశ్వర్రావు' ........................ 205
75. విజయబాటలో ఈశ్వరీ పిక్చర్స్ 'వీరాస్వామి' ................. 206
76. కన్నడిగుల ప్రేమ పాత్రుడు 'అబ్బాయినాయుడు' ............ 207
77. దిగ్విజయ బాటసారులు 'విజయారెడ్డి – సోమశేఖర్' ...... 207
78. కన్నడ రంగ కస్తూరి 'అజంతా రాజు' ......................... 208
79. కన్నడ చిత్రం 'జానకిరామ'రాజ్యం ............................ 209
80. కన్నడ దర్శకద్వయం 'దొరై భగవాన్' ......................... 209

72. అలనాటి చెరిగిపోని సంతకాలు ........................ 211
1. ఎస్.వి.ఎస్. రామారావు ......................................... 211
2. నాగ్ ................................................................ 213
3. శర్మ టి.వి.యస్. ................................................. 215
4. జి.హెచ్. రావు ................................................... 217
5. భక్త ................................................................ 218
6. ఎస్.ఎ. నాయర్ ................................................. 220
7. స్టూడియో కేతా .................................................. 222
8. రామదాస్ కె. ..................................................... 224
9. యస్.వి. చలపతిరావు ........................................... 225
10. కృష్ణ .............................................................. 227
11. స్టూడియో ఈరంకి ............................................... 228
12. పార్థన్ ............................................................ 229
13. వేందన్ ............................................................ 230
14. స్టూడియో సరాగం ............................................... 231
15. భరణి .............................................................. 233
16. గంగాధర్ ......................................................... 234
17. రామారావ్ ఆర్ట్స్ ................................................. 236
18. ఎ.ఎస్. మూర్తి .................................................... 237
19. ఈశ్వర్ ............................................................ 238

73. డిజైన్డ్ బై ఈశ్వర్ ఫిల్మోగ్రఫీ 1967–2000 ........... 247

# చలన చిత్ర చరిత్ర పుటల్లో మా వూరిది ప్రత్యేక స్థానం



పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర దేవాలయం

పశ్చిమ గోదావరి జిల్లా 'పాలకొల్లు'కు చారిత్రాత్మక పేరు 'క్షీరపురి'. అక్కడ వెలసిన క్షీరారామలింగేశ్వరుడు ఆ పట్టణ ప్రజలకే కాదు యావదాంధ్రులకు ఆరాధ్యదైవం.

ఆ ఊరుకు 'పాలకొల్లు' అనే పేరు రావడానికి అనేక స్థల పురాణాల ఆధారం ఉన్నా ఆ ప్రాంతం అంతా ఒకప్పుడు పాలచెట్లతో నిండి ఉండేదని అందువల్లే 'పాలకొల్లు' అనే పేరొచ్చిందనేది ఒక గాథ.

బహుశా అది నిజం కావచ్చు. నా చిన్నప్పుడు మా యింటి పెరట్లో ఒక పాతకాలపు పాలచెట్టుండేది. దాని కాయలు వేపకాయలంత సైజులో చిదిమితే తీయటి పాలు కారేవి. ఆ కాయలకోసం పిల్లలమంతా ఆ చెట్టు మీదే ఉండేవాళ్ళం. కళాకారులకు, కళాపోషకులకూ పాలకొల్లు పుట్టినిల్లు. ఆంధ్రావనిలో గుంటూరు, తెనాలి, బందరు, విజయనగరం తర్వాత కళలకు కేంద్రం అని చెప్పే పాలకొల్లులో పుట్టే మహాభాగ్యం నాకు కలిగింది. సినిమా మరియు నాటక రంగాలతో పాలకొల్లుకు అవినాభావ సంబంధం ఆనాటి నుంచీ ఉంది. నాటక రంగానికి నాంది పలికిన పినిశెట్టి శ్రీరామమూర్తిగారు అవిరామ కృషితో ఎనలేని కీర్తి ప్రతిష్ఠల్ని పాలకొల్లుకు తీసుకువచ్చారు. మల్లాది సత్యనారాయణగారి 'కులంలేని పిల్ల' పినిశెట్టి శ్రీరామమూర్తిగారి 'పల్లె పడుచు' నాటకాలు అత్యుత్తమ సాంఘిక నాటకాలుగా పేరు గాంచాయి. 'పల్లెపడుచు' నాటకాన్ని మద్రాసు వాణిమహాల్‌లో ప్రదర్శించినప్పుడు దాన్ని తిలకించిన అలనాటి ప్రముఖ హిందీ నటుడు 'పృధ్వీరాజ్‌కపూర్' పరవశులయ్యారట! అందులో నటించిన ఆనాటి యువ నటుడు 'చలం'ను 'ఆంధ్రా దిలీప్' అని వేదిక మీదకు పిలిచి అభినందించారనేది వాస్తవ సంఘటన. ఆ నాటకానికి పృధ్వీరాజ్ ప్రశంస ఒక ఆభరణంగా నిలిచిందని చెప్పుకునేవారు. ఆ నాటకంతో ఎనలేని కీర్తినార్జించిన శ్రీరామమూర్తిగారు మా ఊరు నుంచి సినీ రంగానికి ప్రవేశించిన మొదటి వ్యక్తి అని చెప్పవచ్చు. ఆయన వాడి, వేడి కత్తుల్లాంటి పదునైన సంభాషణలతో ప్రేక్షకుల్ని ఉద్రూతలూగించిన 'రాజు – పేద' చిత్రాన్ని ఎన్నటికీ మనం మర్చిపోలేం. అనేక చిత్రాలకు రచన, మరికొన్ని చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్రీరామమూర్తిగారు తనతోపాటు సినీ రంగానికి తీసుకువచ్చిన నటుడు 'చలం'కూడా అనతికాలంలోనే ఆంధ్రులు అభిమానించే అందాల హీరో అయ్యాడు.

ఆ తర్వాత 1953వ సంవత్సరంలో డాక్టర్ రాజారావుగారు "పుట్టిల్లు" చిత్ర నిర్మాణాన్ని చేబట్టి ఆయన నాటక సమాజంలో నటించిన నటులందరికీ ఆ చిత్రంలో పాత్ర పోషణకు అవకాశం కల్పించారు.

ఆ విధంగా జమున, అల్లు రామలింగయ్య, రామకోటి, పెరుమాళ్ళు, మిక్కిలినేని రాధాకృష్ణ మొదలైన అనేక మంది రంగస్థల నటులకు సినీ రంగ ప్రవేశానికి అవకాశం దొరికింది. మా పాలకొల్లు నుంచి సినీ రంగానికి వచ్చిన మూడవ వ్యక్తిగా అల్లు రామలింగయ్యగార్ని చెప్పుకోవాలి. నాకు నాటక రంగంమీద అభిలాష పెరగడానికి రామలింగయ్యగారే కారణం. ఎందుకంటే ఆయన ప్రదర్శించే 'ఆడది' నాటిక నన్ను విపరీతంగా ఆకట్టుకుంది. శ్రీరామమూర్తిగారు రాసి ప్రదర్శించిన ఆ సీరియస్ డ్రామాను ఈయన హాస్య రస ప్రధానంగా మార్చి తనదైన శైలిలో ప్రదర్శించడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. అదే స్క్రిప్ట్‌ను శ్రీరామమూర్తిగారు సీరియస్‌గా నటించి ప్రదర్శిస్తే, ఈయన హాస్య ప్రహసనంగా మలిచి ప్రదర్శించిన తీరు నన్ను ముగ్ధుణ్ణి చేసింది. నాటిక పేరు 'ఆడది' అయినా అందులో స్త్రీ పాత్ర వుండదు. ఆద్యంతం స్టేజీమీదకు స్త్రీ పాత్ర వస్తుందని ఉత్కంఠతో ఎదురు చూసేలోపే నాటిక పూర్తయిపోతుంది. ఆ తర్వాత కాలంలో ఆ నాటికను నేను ఆయన శైలిలోనే ఐదుసార్లు నటించి ప్రదర్శించాను. కాలగమనంలో అల్లు రామలింగయ్యగారి తర్వాత మా వూరి నుంచి 1960వ సంవత్సరంలో సినీ రంగానికి తరలి వచ్చింది నేనే... నేను పబ్లిసిటీలో స్థిరపడిన ఏడెనిమిది సంవత్సరాల తర్వాత పాలకొల్లు నుంచి ఒక మెరుపులాగా దాసరి నారాయణరావుగారు వచ్చారు. ఆయన ఒక



వాహనాల గది

రచయితగా ప్రవేశించి దర్శకుడై 'తాత మనవడు' చిత్రంతో ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎంతో ఎత్తుకు ఎదిగి ఆకాశానికి, అవనికి నిలువెత్తు సంతకంగా నిలిచిన దాసరిని మా వూరు 'పాలకొల్లు' అందించిన మణిమాణిక్యం అంటే అతిశయోక్తి కాదు. సినీ రంగాన్ని శాసించే శక్తిగా మారి, యువ కళాకారులకు మార్గదర్శకుడై పాలకొల్లుకు మద్రాసుకు వారధి కట్టిన ప్రముఖుడాయన.

ఆయన అడుగుజాడల్లో అడుగులేస్తూ గమ్యాన్ని చేరిన యువదర్శకులు కోడి రామకృష్ణ, రేలంగి నరసింహారావు, పినిశెట్టి రవిరాజా మొదలైనవారు, సంగీత సామ్రాజ్యంలో నీరాజనాలందుకుంటున్న మేండొలిన్ శ్రీనివాస్, గజల్ శ్రీనివాస్‌లు కూడా పాలకొల్లు వాసులు కావడంతో పాలకొల్లు మురిసిపోతుంది... గర్వపడుతుంది....

సుమారు 230 చిత్రాల్లో విలక్షణ నటుడుగా ఖ్యాతిచెందిన శ్రీ గొల్లపూడి మారుతీరావుగారు మొట్టమొదటిసారిగా ముఖానికి రంగువేసుకొని 'ఇంట్లోరామయ్య – వీధిలోకృష్ణయ్య' చిత్రం కోసం కెమెరా ముందు నిలబడినదికూడా ఈ పాలకొల్లు పట్టణంలోనే... అంతేకాక శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు అర్ధవై చిత్రాలు పూర్తి చేసిన సందర్భంలో ఆయన మొట్టమొదటి సత్కారానికి పాలకొల్లే వేదికైంది...

* * * * *

# నా సుదీర్ఘ సినీ ప్రస్థానం

***కథలోని కొన్ని పాత్రలు, ఆ పాత్రలతో కొన్ని సంఘటనలు, కొన్ని ఉద్వేగాలు మరికొన్ని విద్వేషాలు, కొంచెం ఆవేశం, యింకొంచెం ఉపశమనం, మరికొంత హాస్యం, అన్నింటినీ మించిన శృంగారం. వీటన్నింటిని మేళవించి పేపర్ మీద చిత్రించి, ముద్రించేదే - "సినిమా పోస్టర్" జీవితాలకు దర్పణం సినిమా ... సినిమాకు ప్రతిబింబం పోస్టర్.***

**నా** జీవితంతో ముడిపడి ఉన్నదే ఈ సినిమా పోస్టర్... నేనీ పుస్తకం రాయాలని సంకల్పించే సరికి నేను చెన్నై వచ్చి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి.

నా సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నో అనుభవాలను, అనుభూతులను చవిచూశాను. ఎందరెందరో విభిన్న మనస్తత్వాలకు, మరికొందరి రాగద్వేషాలకు లోనయ్యాను. చిత్రసీమలో స్థిరపడడం అనేది ఆ రోజుల్లో అంత సులభంకాదు. టాలెంట్‌తోబాటు నిరంతరకృషి, పట్టుదల, ఏకాగ్రత అవసరం.

యివన్నీ కలిసివస్తే అదృష్టం అనేది దానంతట అదే వస్తుంది. ఒకవేళ అదృష్టమే ప్రధానం అనుకుంటే అదృష్టమే వీటన్నింటినీ వెంటపెట్టుకుని వస్తుంది. అన్నింటినీ మించి చిత్రసీమలో వ్యక్తుల్ని జయించాలి. గడ్డిపరక కూడా పామై కరిచే ప్రమాదం నుంచి, పరమపద సోపానంలో పాము నోటపడకుండ మనకు మనమే రక్షించుకోవాలి. వన్యప్రాణుల మధ్య సహజీవనం చేస్తున్న అనుభూతికూడా కొన్ని సమయాల్లో కలుగుతుంది. అన్నింటినీ ఛేదించుకుని చిత్రసీమలో మనగలగడమే పెద్ద విజయం.

ఆ విజయం వెనక మరో విషయం... ఎవరి మనసు నొప్పించకుండా అందరి మెప్పు పొందడం ముఖ్యం. నిర్మాతలతో సత్సంబంధాలు కొనసాగించుకోవాలన్నా... దీర్ఘకాలిక మనుగడ సాగించాలన్నా... మనకు రావలసిన ప్రతి పైసా కోసం ఎదురుచూడకూడదు. వచ్చినంతవరకు రాబట్టుకోవడం, రానిదానికి నీళ్లు వదలడం అవసరం. పని పూర్తి కాగానే నా ఎక్కౌంట్ సెటిల్ చెయ్యండని పీకల మీద కూర్చుంటే అక్కడితో మన కెరీర్ సెటిల్ అయ్యినట్టే... మరో సినిమా మనకు రాదు. కొన్ని చోట్ల చూసీ చూడనట్లు పోవడం తప్పనిసరి.

నా కెరీర్‌లో నేను పనిచేసిన సుమారు రెండువేల పై చిలుకు సినిమాల ప్రతిఫలంలో నాకు దక్కింది మూడవ వంతుకూడా లేదు. నాకే కాదు. ప్రతి సినీ జీవికి ఈ అనుభవం ఎదురయ్యేవుంటుంది. అందరి విజయం వెనుక ఈ రహస్యం దాగి ఉంటుంది. డబ్బు కంటే అందరి మన్ననలూ పొందడం ముఖ్యం. ఆయా కంపెనీలకు పర్మినెంట్ టెక్నీషియన్‌గా సాగిపోవడం ఇంకా ముఖ్యం.

సాధారణంగా దీపావళినాడు ఒక్కరోజునే తమిళంలో ఐదారు కొత్త సినిమాలు రిలీజ్ అవుతూవుంటాయి. 1970 ప్రాంతంలో ఒకసారి విజయచిత్ర తమిళ రూపకం "బొమ్మై" మాస పత్రికలో దీపావళికి విడుదలైన ఆరు చిత్రాలకు పబ్లిసిటీ డిజైన్స్ చేసింది 'ఈశ్వర్' ఒక్కరే కదా! అని ఒక పాఠకుడు ఉత్తరం రాశాడు. అప్పుడు ఎడిటర్ సారథి మా ఆఫీస్‌కు ఫోన్ చేసి ఈ విషయాన్ని అడిగి, నిర్ధారించుకుని జవాబును తర్వాత సంచికలో ప్రచురించారు. ఆ రోజుల్లో ఎం.జి.ఆర్., శివాజీ గణేశన్, జెమిని గణేశన్, జయశంకర్, రవిచంద్రన్, శివకుమార్... ఇలా అందరు హీరోల చిత్రాలకు ఒకే పబ్లిసిటీ ఆర్టిస్ట్ డిజైన్స్ చేయడం ఎప్పుడూ జరగలేదు. కానీ, ఆ దీపావళికి విడుదలైన అన్ని సినిమాలకు నేనే డిజైన్స్ చెయ్యగలగడం ఒక అరుదైన అవకాశం. అది నా అదృష్టం.

నేనెంత సంపాదించానన్నది ముఖ్యంకాదు. నా వరకు నన్నెంత మంది అభిమానించి ప్రోత్సహించారన్నది నాకు ముఖ్యం. ఎంతమందిని నా పనితనం సంతృప్తి పరిచిందన్నది ముఖ్యం. నా పనితనాన్ని ఎంత మంది ప్రశంసించారన్నది ముఖ్యం. కష్టమర్స్‌ని తృప్తి పరచడంకోసం ఎదురు చూశానేగాని, డబ్బు కోసం ప్రాకులాడలేదు. ఈ సినీ జగత్తులో అందరూ నన్ను గౌరవంగా చూశారు. అది నాకెంతో విలువైన పారితోషికం.

నేనేనాడు అవార్డులకోసం ప్రాకులాడలేదు. ఈ 50 సంవత్సరాల కాలంలో చిత్రసీమ నా పట్ల చూపిన ఆదరాభిమానాలకు మించిన అవార్డు మరొకటి లేదు.

నన్నెంతో మంది అడిగారు– "మీరు సౌత్ ఇండియన్ పబ్లిసిటీ డిజైనర్స్ అసోసియేషన్‌కు ప్రెసిడెంట్‌గా చెన్నైలో పది సంవత్సరాలు చేశారు కదా?... డిజైనర్స్‌కు 'అవార్డ్' కావాలనే వాదన వినిపించలేదెందుకని".

సినీ అవార్డ్ అనేది ఒక కథను సెల్యులాయిడ్‌మీదకు తీసుకురావడానికి శ్రమించిన నటీనటులు, సాంకేతిక వర్గానికి సంబంధించినది. పబ్లిసిటీ అనేది దానికి ఎంత వరకు వర్తిస్తుంది? సినిమా పూర్తి అయ్యి ఫస్ట్ కాపీ వచ్చాక మా అవసరం ఏర్పడుతుంది. తయారైన ఏ ప్రొడెక్టుకైనా మార్కెట్ చేసేటప్పుడు పబ్లిసిటీ అవసరం. ప్రొడెక్టు తయారీకి మా అవసరం ఉండదనేది పరిశ్రమ అభిప్రాయం కావచ్చు.

అయినా చిత్ర పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లో పబ్లిసిటీని కూడా చేర్చారు. ప్రతి క్రాఫ్ట్‌కు సంబంధించిన ప్రతి టెక్నీషియన్ షూటింగ్ స్పాట్‌లోనో, లేబొరేటరీలోనో, ఎడిటింగ్ రూమ్‌లోనో, మేకప్ రూమ్‌లోనో, రికార్డింగ్ థియేటర్‌లోనో, కథా చర్చల్లోనో ఆయా ప్రదేశాలలో కూర్చుని పని చెయ్యాలి. కానీ, మా పని మా ఆఫీసులో కూర్చుని చేసుకోవచ్చు. నిర్మాతలు, అవసరమైతే దర్శకులు, ప్రొడక్షన్ సిబ్బంది, పి.ఆర్.ఓ.లు అందరూ మా వద్దకే వస్తారు. మొత్తం సినీ పరిశ్రమలో వాళ్ళ ఇంట్లోనో, వాళ్ళ వాళ్ళ ఆఫీసుల్లోనో కూర్చుని పని పూర్తి చేసి యిచ్చే ఏకైక క్రాఫ్ట్ యిదొక్కటే. ఇది నిర్మాణానికి అంటీ అంటనట్టుండే క్రాఫ్ట్.

అందుకనేనేమో దీనికి అవార్డులు ప్రకటించలేదు. అవార్డులిచ్చుకుంటూపోతే క్వాలిటీని ప్రోత్సహించినట్టు అవుతుందనేది కొందరి అభిప్రాయం. కాదనలేం... కానీ, దానికోసం పోరాటమూ చెయ్యలేం... ఇది నా వాదం. పబ్లిసిటీకి అవార్డ్స్ ఇవ్వడం ప్రారంభిస్తే యిందులో శాఖోపశాఖలున్నాయ్. ఆయిల్ బేనర్స్ రాసే ఆర్టిస్టులు, పేపర్‌లో యాడ్స్ డీల్ చేసే ఎడ్వర్‌టైజింగ్ ఏజెన్సీలు మొదలైన వాటితో సమస్యలు రావచ్చు. ఏమైనా ఆ విషయాలు చిత్రపరిశ్రమ నిర్ణయించుకోవాలి.



నా మొదటి చిత్రం 'సాక్షి' పోస్టర్

1967లో "సాక్షి"తో ప్రారంభం అయిన నా సినీ ప్రస్థానం 2000వ సంవత్సరం "దేవుళ్ళు"తో ముగిసింది. ఆ తర్వాత నేను ఏ సినిమాకూ పనిచెయ్యలేదు. నన్ను పరిశ్రమవద్దనుకోలేదు. నేనే కావాలని దూరంగా ఉన్నాను. ఒక ఉప్పెనలా కంప్యూటర్ సిస్టమ్ ఈ రంగంలోనికి ప్రవేశించాక మళ్లీ నాది 'స్టూడెంట్ లైఫ్' అవుతుందని భావించాను. మాన్యువల్స్‌లో ఎన్నో ప్రయోగాలు చేసిన మా తరం ఇప్పుడు ఈ కొత్త తరంతో పోటీకి దిగడం సరికాదనిపించింది. కంప్యూటర్‌తో వచ్చిన పరిణామం సరాసరి పరిమాణంగా మారిపోయి ఎవరు చేసినా, ఏది చేసినా ఒక్కటే, వచ్చే ఔట్‌పుట్ ఒక్కటే అనే పరిస్థితి ఉంది. ప్రత్యేకంగా క్రియేటివిటీ కోసం పోరాటం సాగించనక్కర్లేదు... అస్సలు దాని అవసరమూ లేదు.

అందుకనే ఈ రోజున ఈ శాఖలో అనేక మంది వర్ధమాన యువకులు ఉపాధి పొందగలుగుతున్నా, పరిశ్రమలో పలుకుబడివుండి, ఏ సాంకేతిక పరిజ్ఞానంలేని కొందరు నాలుగైదు కంప్యూటర్లు కొని నిరుద్యోగులైన డిజైనర్లను చేరదీసి భారీ ఎత్తున సినిమాలకు పబ్లిసిటీ డిజైన్స్ చేసే పరిస్థితికి నేడు ఈ శాఖ మారిపోయింది.

మా తరంలో మమ్మల్ని పబ్లిసిటీ ఆర్టిస్టులన్నారు. యిప్పటి వాళ్ళను పబ్లిసిటీ డిజైనర్స్ అంటున్నారు. నేడు ఈ శాఖకు "ఆర్ట్"తో సంబంధంలేకుండాపోయింది. చెయ్యి తిరిగిన ఆర్టిస్టయితేనేగాని మా కాలంలో నెట్టుకురాలేకపోయేవాళ్ళం. ఇప్పుడు అన్ని వసతులు కంప్యూటర్‌లో ఉన్నాయి. అన్ని రెడీమేడ్ బ్యాగ్రౌండ్స్, రక రకాల ఫాంట్సూ, ఒకటేమిటి?



నా చివరి చిత్రం 'దేవుళ్ళు' పోస్టర్

ఏది కావాలన్నా... ఏం చెయ్యాలన్నా... కంప్యూటర్ ఆపరేట్ చేసే పరిజ్ఞానం సంపాదిస్తే చాలనే పరిస్థితి ఉన్నప్పుడు నాలాంటివాడు దూరంగా ఉండడమే మంచిదని, నా గౌరవాన్ని నేను దక్కించుకున్నాను.

ఒకనాడు మద్రాసులో నేను నివసిస్తున్న శ్రీనివాసరెడ్డి స్ట్రీట్‌లోకి ఏ కారైనా ప్రవేశిస్తే చాలు అది సరిగ్గా 'ఈశ్వర్' ఇంటి గుమ్మం ముందు ఆగుతుందని ఆ వీధిలో అందరికీ తెలిసిన విషయం. నేనేరోజైనా ఉదయాన్నే ఆఫీస్ తలుపులు తెరిచే సరికి ఇద్దరు పి.ఆర్.ఓ.లు, మరో ముగ్గురు పబ్లిసిటీ ఇన్‌ఛార్జిలు, మూడు కార్లలో ముగ్గురు నిర్మాతలూ కనబడేవారు. ఎప్పుడూ ఐదారు కార్లు వరుసగా నిలబడి ఉండేవి. నా ఆఫీస్ వైశాల్యం తక్కువ కావడంతో ఒక నిర్మాత లోపలకు వచ్చి మాట్లాడి బయటకు వెళ్ళేంతవరకూ యింకో నిర్మాత బయట ఎదురుచూస్తూ నిలబడేవారు. ఇది అతిశయోక్తి కాదు... నిజం!!! 1967వ సంవత్సరం నుంచి 2000వ సంవత్సరం మధ్యకాలంలో నా ఆఫీస్‌కు వచ్చిపోయేవారందరికీ ఈ అనుభవం ఎదురైయ్యేవుంటుంది. మౌంట్ రోడ్ స్పెన్సర్స్‌లో మందులషాపూ, శ్రీనివాసరెడ్డి స్ట్రీట్‌లో 'ఈశ్వర్' ఆఫీసూ 24 గంటల్లో ఎప్పుడు వెళ్లినా తెరిచే ఉంటాయన్నది ఆ రోజుల్లో ఫిల్మ్ ఇండస్ట్రీలో అందరూ అనుకునే మాట.

కానీ, ఇప్పుడా పరిస్థితిలేదేమోననిపిస్తుంది. భాగ్యనగరంలో ఏ నిర్మాతైనా కొత్త సినిమాకు ప్రెస్ మీట్ పెట్టి పేరు ఎనౌన్స్ చేస్తే చాలు మరునాడు ఉదయాన ఆ నిర్మాత ఆఫీస్ తలుపులు తెరిచే సమయానికి వరసగా నలుగురైదుగురు పబ్లిసిటీ డిజైనర్లు 'లోగో'లు పట్టుకొని నిలబడి ఉంటారని ఎవరో చెబితే విన్నప్పుడు నాకు విస్మయం కలిగింది. నిర్మాతకు నచ్చిన లోగోతో ఆ పిక్చర్‌కు పబ్లిసిటీ డిజైనర్‌గా పనిచేసే భాగ్యం కలుగుతుందట. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి యింతకంటే వేరే మార్గంలేదనుకొన్నా, దానివల్ల ఈ క్రాఫ్ట్‌కు ఉండవలసిన గౌరవం తగ్గిపోయే ప్రమాదం ఉందనేదే నా బాధ. అసలే ఈ పనికి అంతంతమాత్రం గుర్తింపు. పనితనంతో నిర్మాతల్ని ఆకర్షించే ప్రయత్నం చెయ్యాలనేది నా అభిప్రాయం.

*****

ఆ రోజుల్లో నాకు ప్రతి నిముషం చాలా విలువైనది. బయట ఊళ్ల నుంచి ఎవరైనా మిత్రులుగాని, నా దగ్గర పని చెయ్యాలనుకొనే ఎమెచ్యూర్ ఆర్టిస్టులుగాని వస్తే వాళ్లతో మాట్లాడే సమయం కూడా ఉండేది కాదు. "అడ్రస్ యిచ్చి వెళ్ళండి తరువాత తెలియజేస్తా"నని చెప్పి పంపించవలసి వచ్చేది. అనేక మంది నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోయేవారు. ఎవరు ఎందుకొస్తున్నారో ఎందుకు వెళుతున్నారో కూడా చూసే సమయంలేక తలవంచుకొని నా పని చేసుకుపోవడం కొందరికి నచ్చక 'ఇతను ఎవరొచ్చినా గమనించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడ'ని విమర్శించినవాళ్ళు కూడా లేకపోలేదు. నిజానికి నాకా భావం ఏనాడూ వుండేదికాదు. ఆ కాలంలో ప్రతిరోజు నా యింటికి, ఆఫీస్‌కి వచ్చిపోయే అతిథులు, మిత్రులు పని నేర్చుకోవాలని వచ్చే విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండడంవల్ల వారందరితో పిచ్చాపాటి మాట్లాడుతూ కూర్చుంటే నా కష్టమర్లకు నేను సమాధానం చెప్పుకోలేననే భయం నన్ను వెంటాడేది. ఒకసారి తమిళ పేపర్‌లో ఇప్పుడున్న ప్రముఖ తమిళ దర్శకుడూ, నటుడూ అయిన "మనోబాల" ఇంటర్వ్యూలో చెబుతూ– "ఆర్ట్ నేర్చుకోవాలన్న తపనతో (ఆయన మంచి ఆర్టిస్టు) ఈశ్వర్ ఆఫీస్‌కు వెళితే నాకు అవకాశం దొరకలేదు. చేసేది లేక ఒక దర్శకుడి దగ్గర నాల్గవ అసిస్టెంట్‌గా చేరా"ననేది చదివినప్పుడు నాకర్థమైంది. ఈ విధంగా ఎంత మంది నా దగ్గరకు వచ్చి నిరుత్సాహపడి వెళ్ళారో అని.


తమిళ నటుడు, దర్శకుడు 'శ్రీ మనోబాల'

మరోసారి "ఉత్తమ్" అనే ఏనిమేషన్ ఆర్టిస్టును అమెరికాలోని వాల్ట్‌డిస్నీ స్టూడియో నుంచి అక్కినేని నాగేశ్వరరావుగారు హైదరాబాద్‌కు తీసుకువచ్చి అన్నపూర్ణా స్టూడియోలో ఏనిమేషన్ చిత్రాలు తీసే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినప్పుడు తెలుగు పేపర్లో "ఉత్తమ్" ఇంటర్వ్యూ చదివాను. ఆయన "ఆంధ్రలో మారుమూల గ్రామం నుండి ఆర్ట్ మీద ఉన్న ఆసక్తితో మద్రాస్‌కు వచ్చి 'ఈశ్వర్' స్టూడియోకు వెళ్ళి అవకాశం కోసం ప్రయత్నించాను. అక్కడ వారం రోజులపాటు ఆ పని విధానాన్ని పరిశీలించి, యిందులో యిమడడం కష్టం అని భావించి, ఆ అభిప్రాయాన్ని విరమించుకుని ఆ తర్వాత అమెరికా వెళ్లి అక్కడక్కడా తిరిగి చివరకు వాల్ట్‌డిస్నీ స్టూడియోలో స్థిరపడ్డా"నని రాసుకున్నాడు. ఆ తర్వాత ఏవేవో కారణాలవల్ల యానిమేషన్ స్టూడియో కార్యరూపం దాల్చలేదని తెలిసింది.

ఆ కాలంలో ఇలాంటి వాళ్ళు ఎంతమంది వచ్చి వెళుతూండేవారో నేను గమనించలేకపోయాను. వారానికి ముగ్గురు, నలుగురు కుర్రాళ్లు వచ్చి పోతుండేవాళ్లు. అందరికీ నా దగ్గర చోటు చాలదని చెప్పి పంపించివేయడం జరుగుతుండేది. హైదరాబాద్ నుంచి 'రవికిషోర్' వచ్చి– "ఈనాడు ఆఫీస్‌లో చీఫ్ ఆర్టిస్ట్‌గా ఉన్నాన"ని తన్ను తాను పరిచయం చేసుకున్నాడు. 1974-76 మధ్యకాలంలో మద్రాసులో చదువు ముగించాక నా దగ్గరకు వచ్చి పని నేర్చుకోవాలని గంపెడంత ఆశతో ఎదురుచూసిన ఈయనకు అనుకోకుండా



'ఈనాడు' చీఫ్ ఆర్టిస్ట్ 'శ్రీ రవికిషోర్'

హైదరాబాద్ వెళ్ళినప్పుడు ఈనాడు ఆర్ట్ సెక్షన్‌లో అవకాశం దొరకడం, జాయిన్ అవ్వడమూ జరిగి పోయాయట. ఆనాటి నుంచి నన్నే ఆదర్శంగా తీసుకొని ఏకలవ్య శిష్యుడిగా నేటి వరకు ఆరాధనాభావంతో వుండడం చూస్తుంటే నా ఒళ్ళు పులకరించింది.



దూరదర్శన్ 'శ్రీ వెంకట్రావు'

చెన్నై దూరదర్శన్ కేంద్రంలో గ్రాఫిక్ సూపర్‌వైజర్‌గా స్థిరపడి పోయిన పి.సిహెచ్. వెంకట్రావ్ అనే ఆయన ఒకరోజున నా దగ్గరకువచ్చి "1975 ప్రాంతంలో రెండు మాసాలపాటు రోజూ మీ స్టూడియోకు వచ్చి మీ పనితనాన్ని, మీ సహాయకులు అందించే సహాయాన్ని చూస్తూ కళమీద నా ఆసక్తిని పెంచుకున్నాన"ని చెప్పినప్పుడు నాకు ఆశ్చర్యం వేసింది. ఎందరో వచ్చి వెళుతుండడంతో ఎవర్నీ జ్ఞాపకం ఉంచుకోలేకపోయాను. 2007వ సంవత్సరం జనవరి నెలలో తెలుగు చలన చిత్ర వజ్రోత్సవ కమిటీ తరఫున హైదరాబాద్ నుంచి ఒక రిప్రజెంటేటివ్ చెన్నై వచ్చాడు. ఆహ్వాన పత్రికతో నా దగ్గరకు వచ్చి జనవరి 26, 27, 28 తేదీలలో ఏదో ఒకరోజు మీకు అనుకూలమని చెబితే ఆ రోజుకు మీకు అన్ని ఏర్పాట్లు కమిటీ చేస్తుంది. మీరు ఒక సెలబ్రిటీగా వజ్రోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించాడు.

నేను చివరి రోజు 28న వస్తానని చెప్పి ఆ రోజు ఉదయం హైదరాబాద్ చేరుకుని హోటల్ గోల్కొండలో బస చేశాను. సాయంత్రం నాలుగు గంటలకు సభాస్థలికి చేరగానే నిర్మాతలూ, దర్శకులూ, యితర పెద్దలూ అందరూ బయటే నిలబడి ఉన్నారు. సభకు అధ్యక్షత వహించవలసిన ముఖ్యమంత్రి యింకా కొద్ది క్షణాల్లో రావలసిఉండగా సెక్యూరిటీచెక్ వేదిక మీద జరుగుతుండడంతో అందరూ బయటే నిలబడవలసి వచ్చింది. చాలా కాలం తర్వాత నా నిర్మాతల్ని, ఇతర దర్శకుల్ని, పాత మిత్రుల్ని బయట ఒకేచోట కలుసుకున్నాను. నన్నెవరూ మర్చిపోలేదు. అందరూ ఆప్యాయంగా పలకరించారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన సభ ముగింపు రోజు కావడంతో పలు కార్యక్రమాలతో రాత్రి రెండున్నర వరకూ నిరాఘాటంగా సాగింది. సినీ ప్రముఖుల నడుమ అశేష జనసందోహంలో నిష్ణాతులతోబాటు నాకూ ఆ గౌరవ పురస్కారాన్ని అందించడం నేనెన్నడూ మరువలేని సంఘటన.

ఒకనాడు ఏకాకిగా బిక్కు బిక్కుమంటూ దిక్కుతోచని స్థితిలో పాండీ బజార్‌లో తిరిగిన నన్ను ఈనాడు సినీ జగత్తులో ఏకైక సీనియర్ పబ్లిసిటీ ఆర్టిస్ట్‌గా గుర్తించి వజ్రోత్సవ వేడుకల్లో సెలబ్రెటీగా నన్ను గౌరవించడంతో నా శ్రమ చరితార్థమైనదనిపించింది.



వజ్రోత్సవ వేడుకల్లో నాకు గౌరవ పురస్కారాన్ని అందిస్తున్న శ్రీ బాలకృష్ణ, శ్రీమతి జయసుధ








అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పి పోదు. పరిమళాలు గుప్పించే రోజా పువ్వుకు, గుచ్చి నొప్పించడానికి ముళ్ళు కూడా సిద్ధంగా ఉంటాయి. ఎవరి జీవితం కూడా వెన్నెల గోదారిలో రాదారి పడవ ప్రయాణంకాదు. జీవన పోరాటంలో సుడిగుండాల్లా కడగండ్లూ క్షణ క్షణం వెంటాడుతుంటాయి. నా బతుకు బండి గతుకుల్లో పడ్డప్పుడల్లా ఒళ్ళు హూనమైతే ఉపశమనం లేని గడ్డు రోజులు నన్ననేకసార్లు వెక్కిరించాయి!!

ఈ రోజున నా జీవన గమనాన్ని తిరిగిచూసుకున్నప్పుడు మిట్టపల్లాల్లో ఒడిదుడుకుల వడగండ్ల మధ్య నలిగిపోయిన నా మనస్సు గత కాలపు జ్ఞాపకాలకు స్వాగతం పలికింది.

* * * * *

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1852**

* * *